నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

సోమవారం 20 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 20, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES



37వ డివిజన్‌లో భారీగా హాజరైన ప్రజలు

# అభివృద్ధిపై చర్చించండి

కరీంనగర్ 37వ డివిజన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్, పక్కన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్



- కారు గుర్తుకు ఓటేయండి ● ఇంటి పార్టీని గెలిపించండి
- కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకుంటే తెలంగాణ ఆగమైతది
- రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరైతది
- కాంగ్రెస్, బీజేపీ ధోకాబాజీ పార్టీలు
- వాటిని నమ్మితే తెలంగాణ గుడ్డిదీపమే
- బండి సంజయ్‌కి ఎంపీ టికెట్ ఇవ్వరనే.. ఎమ్మెల్యేగా చేస్తుండు
- కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్
- నగునూర్, 37, 38, 55 డివిజన్లలో విస్తృత ప్రచారం
- కరీంనగర్‌లో హాజరైన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

''స్వరాష్ట్రం కోసం పోరాడిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోతే, తెలంగాణ మళ్లీ ఆంధ్రోళ్ల చేతుల్లోకి పోయి ఆగమైతది. రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరైతది. కాపాడుకోవడం మనందరి బాధ్యత. పదేండ్ల కేసీఆర్ పాలన, అభివృద్ధిపై గ్రామాల్లో చర్చించాలి. కారు గుర్తుకు ఓటేసి మన ఇంటి పార్టీ అయిన బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి. అత్యధిక మెజార్టీతో నన్ను నాలుగో సారి గెలిపించండి.' అని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూర్‌లో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. సాయంత్రం నగరంలోని 37, 38, 55వ డివిజన్లలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల ప్రసంగించారు.

**-కార్పొరేషన్/ కరీంనగర్ రూరల్, నవంబర్ 19**

.. 3, 16లో





తిమ్మాపూర్: ఎల్ఎండీలోని శ్రీచైతన్య కళాశాలలో సిద్ధమైన సభా ప్రాంగణం

## నేడు మరోసారి కేసీఆర్ రాక

- ఎల్ఎండీ కాలనీలో మానకొండూర్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరుకానున్న అధినేత
- శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో సభ
- భారీ జన సమీకరణలో బీఆర్ఎస్ నాయకులు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో విజయవంతమైన తొమ్మిది సభలు

.. 2లో

ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత జోష్ నింపేందుకు ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం మరోసారి జిల్లాకు వస్తున్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో నిర్వహించే మానకొండూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు హాజరు కానున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే నిర్వహించిన తొమ్మిది సభలు విజయవంతం కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనోత్సాహంతో కనిపిస్తున్నారు. ఈ నెల 17న కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో పాల్గొన్న అధినేత, సోమవారం మానకొండూర్ సభకు వస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు భారీగా జన సమీకణ చేస్తున్నారు. మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**- కరీంనగర్, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ)**

## వెనుకబాటు నుంచి ప్రగతి బాట

### స్వరాష్ట్రంలో ఆదర్శంగా మానకొండూర్ నియోజకవర్గం

ఒకప్పుడు తీవ్ర కరువు ప్రాంతమైన మానకొండూర్ నియోజకవర్గం, ఇప్పుడు ప్రగతి బాటలో దూసుకుపోతున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రత్యేక కృషితో అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుస్తున్నది. సాగునీటి ప్రాజెక్టులు, చెక్‌డ్యాంలు, కాలువల నిర్మాణంతో మెట్టప్రాంతానికి గోదావరి జలాలు పరుగులు తీశాయి. ఒకప్పుడు ఎడారిని తలపించిన చెరువులు, కుంటలు ఇప్పుడు నిండుకుండల్లా మారి మండు వేసవిలోనూ మత్తళ్లు దుంకాయి. భూములన్నీ సస్యశ్యామలంగా మారి, రెండు సీజన్లలోనూ బంగారు పంటలు పండుతున్నాయి. ఇంకోవైపు గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో వేలాది కోట్లతో పనులు చేపట్టగా, పల్లెలు ప్రగతి పథంలో ముందుకెళ్తున్నాయి. రోడ్లు, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనతో సరికొత్తగా మారడమే కాదు, స్వచ్ఛతలోనూ మెరుస్తున్నాయి.

**-కరీంనగర్, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ)/ తిమ్మాపూర్**

.. 14లో



వర్గపల్లిలో సెంట్రల్ లైటింగ్‌తో పూర్తయిన రోడ్డు

- సీఎం కేసీఆర్ సహకారం, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిరంతర కృషి
- వేలాది కోట్లతో అభివృద్ధి పరుగులు
- ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- మెట్టప్రాంతానికి తరలివచ్చిన కాళేశ్వరం జలాలు
- తీరిన దశాబ్దాల నాటి సాగునీటి కష్టాలు
- ప్రతి గ్రామానికి లింక్ రోడ్లు
- ఆదర్శంగా గ్రామాలు

కోహెడ: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



.. 16లో

## అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

- హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్
- కోహెడ మండలంలో ఇంటింటా ప్రచారం
- ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టిన మహిళలు
- పూలు చల్లుతూ మంగళ హారతులతో స్వాగతం